ప్రభాత
ఉదయం
తెలుగు దినపత్రిక

రిపోర్టర్లు కావలెను
అత్యంత ప్రజాదరణ పొందిన ప్రభాత ఉదయం
తెలుగు దినపత్రికలో పనిచేయుటకు తెలంగాణ వ్యాప్తంగా
జిల్లా, మండల మరియు నియోజకవర్గాల వారీగా
రిపోర్టర్లు కావలెను.
ఉదయం
సంప్రదించండి
ఫోన్: 93910 89608

సంపుటి: 3 | సంచిక: 11 | పేజీలు: 4 | వెల: రూ.3/- | బుధవారం 23 ఏప్రిల్ 2025 | ఎడిటర్: ఎం.దామోదర్ రెడ్డి



# హిరోషిమాను సందర్శించిన సిఎం బృందం

## అణుదాడి మృతులకు నివాళి

**హైదరాబాద్, ఏప్రిల్ 22 (ప్రభాత ఉదయం):** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మంగళవారంజపాన్ లో బిజీబిజీగా గడిపారు. పెట్టుబడులు రాబట్టడమే లక్ష్యంగా జపాన్ వెళ్లిన తెలంగాణ రైజింగ్ టీమ్ హిరోషిమా నగరాన్ని సందర్శించింది. సీఎం రేవంత్రెడ్డి మంత్రి శ్రీధరాబాబుతో కలిసి జాతిపిత, శాంతిదూత మహాత్మగాంధీ విగ్రహానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. అనంతరం హిరోరోషిమా పీస్ మెమోరియల్ పార్క్, అటామిక్ బాంబ్ డోమ్ ను వారు సందర్శించారు. రెండో ప్రపంచ యుద్ధంలో అణు బాంబు దాడిలో మరణించిన వారి స్మృతి చిహ్నం వద్ద పూలమాల వేసి సీఎం రేవంత్ రెడ్డి నివాళు లర్పించారు. హిరోషిమా అసెంబ్లీని కూడా సందర్శించారు. సిఎం రేవంత్ బృందం జపాన్‌లోని హిరోషిమా ప్రిఫెక్చర్‌ను సందర్శించింది. హిరోషిమా ప్రిఫెక్చరల్ అసెంబ్లీ హాల్ సందర్శనకు వెళ్లిన బృందానికి అసెంబ్లీ స్పీకర్ తకాషి నకమోటో, వారి శాసనసభ్యుల బృందం ఘనంగా స్వాగతించింది. ముఖ్యమంత్రి వెంట ఐటీ–, పరిశ్రమల శాఖ మంత్రి డి. శ్రీధర్ బాబు, అధికారులు జయేష్ రంజన్, వి. శేషాద్రి, అజిత్ రెడ్డి, విష్ణు వర్ధన్ రెడ్డి అసెంబ్లీని సందర్శించారు. శాసనసభ్యుల సమావేశాన్ని ఉద్దేశించి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ 'హిరోషిమాకు రావటం గౌరవంగా ఉంది. హిరోషిమా అంటే ఆశ. ప్రజలు కలిసికట్టుగా పనిచేస్తే ఏదైనా సాధ్యమని ప్రపంచానికి నిరూపించిన నగరం. హిరోషిమా మాదిరిగానే ప్రజలు ఆశలు, ఆకాంక్షలు, పోరాటానికి చిహ్నం తెలంగాణ. దూరదృష్టితో విజయం సాధించిన రాష్ట్రం' అని అన్నారు.

'శాంతి, స్థిరత్వం, సమృద్ధి వంటి విలువలను పంచుకుందామని మంత్రి శ్రీధర్బాబు హిరోషిమా ప్రభుత్వానికి పిలుపునిచ్చారు. పెట్టు–బడులకు కాకుండా పరస్పర సహకారం, భాగస్వామ్యం గురించి మాట్లాడటానికి వచ్చామని, కలిసికట్టు–గా మెరుగైన, పచ్చని, సమగ్రమైన ప్రపంచాన్ని నిర్మిద్దామని అన్నారు. ఇప్పటికే యాభైకి పైగా జపాన్ కంపెనీలు తెలంగాణలో అద్భుతంగా పనిచేస్తున్నాయని, మరిన్ని కంపెనీలను మంత్రి స్వాగతించారు. క్లీన్ ఎనర్జీ, ఎలక్ట్రిక్ మొబిలిటీ–, ప్రిసిసన్ మ్యానుఫాక్చరింగ్, గ్రీన్ హైడ్రోజన్ రంగాల్లో గొప్ప అవకాశాలున్నాయని అన్నారు. తెలంగాణను సందర్శించి, రాష్ట్ర ప్రగతిని స్వయంగా చూడాలని హిరోషిమా ప్రభుత్వ అధికారులు, పారిశ్రామికవేత్తలను మంత్రి ఆహ్వానించారు.

# కశ్మీర్‌లో పర్యాటకులపై ఉగ్ర పంజా

## 27 మంది మృతి మరో 20 మంది పరిస్థితి విషమం





*చుట్టూ ఎత్తైన పర్వతాలు, చెంతనే అందమైన లోయ, దాని అంచునే విశాలమైన మైదానంలో చిక్కగా పరుచుకున్న పచ్చికబయలు... ఆహ్లాదకరమైన వాతావరణంలో రమణీయ ప్రకృతిని ఆస్వాదిస్తూ దేశ విదేశాల పర్యాటకులు ఆదమరిచి ఉన్న వేళ... ఉగ్రమూక తుపాకులతో విరుచుకుపడింది.*

- చనిపోయిన వారిలో హైదరాబాద్ వాసి, కర్ణాటక వ్యాపారి..
- క్షతగాత్రుల్లో మహారాష్ట్ర, గుజరాత్, ఛత్తీస్‌గఢ్, ఒడిశా వాసులు
- సైనిక దుస్తుల్లో వచ్చి కాల్పులు జరిపిన దుండగులు
- పహల్గాం పట్టణానికి 6 కి.మీ.దూరంలో దారుణం
- రక్తసిక్తమైన మినీ స్విట్జర్లాండ్.. ఇది అత్యంత ఘాతుకం
- తీవ్రంగా ఖండించిన ముర్ము, మోదీ, ట్రంప్, పుతిన్ సహా పలువురు నేతలు
- సౌదీ అరేబియా పర్యటన కుదించుకుని మోదీ తిరుగుపయనం

**పహల్గాం, ఏప్రిల్ 22 (ప్రభాత ఉదయం):** జమ్మూకశ్మీర్‌లో మరోసారి ఉగ్రవాదులు పేట్రేగిపోయారు. మినీ స్విట్జర్లాండ్‌గా పేర్కొందిన అనంత్‌నాగ్ జిల్లా పహల్గాం సమీప బైసరన్ లోయలోని పచ్చని మైదానంలో విహరిస్తున్న పర్యాటకులను సాయుధ ముష్కరులు చుట్టుముట్టి కాల్పులకు తెగబడ్డారు. ఈ ఘటన మంగళవారం మధ్యాహ్నం 3గంటల సమయంలో చోటుచేసుకుంది. దుండగులు అతి సమీపం నుంచి తుపాకులు ఎక్కుపెట్టి తూటాల వర్షం కురిపించారు. మహిళలు, చిన్నారులను వదిలిపెట్టి పురుషులే లక్ష్యంగా దాడి చేశారు. 28 మంది పర్యాటకులు ప్రాణాలు కోల్పోయారు. పదుల సంఖ్యలో గాయపడ్డారు. కాల్పుల శబ్దం విని అప్రమత్తమైన భద్రతా బలగాలు హుటాహుటిన ఘటనాస్థలికి చేరుకొని ఉగ్రవాదుల కోసం వేట మొదలుపెట్టాయి. ప్రధాని మోదీ సూచన మేరకు కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా మంగళవారం రాత్రి శ్రీనగర్‌కు చేరుకున్నారు. మృతుల్లో ఇద్దరు విదేశీయులు ఉన్నట్లు అధికారులు గుర్తించారు. హైదరాబాద్‌లో నివాసం ఉంటున్న నిఘా విభాగం అధికారి మనీశ్ రంజన్, కర్ణాటకకు చెందిన వ్యాపారి మంజునాథ్ ప్రాణాలు కోల్పోయారు. పర్వతాల మధ్య ఉండే బైసరన్ ప్రాంతానికి కాలినడక లేదా గుర్రాలపై మాత్రమే చేరుకునే అవకాశం ఉంది. కాల్పుల్లో గాయపడిన వారిలో కొందరిని గుర్రాలపై కిందకు తరలించారు. సహాయక చర్యల ..మిగతా 2లో

# నేడు హైదరాబాద్ ఎమ్మెల్సీ ఎన్నిక




**హైదరాబాద్, ఏప్రిల్ 22 (ప్రభాత ఉదయం):** హైదరాబాద్ జిల్లా స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికకు సర్వం సిద్ధమైంది. బుధవారం 23న జీహెచ్ఎంసీలో హైదరాబాద్ జిల్లా స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికలు జరగనున్నాయి. ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం 4 వరకు పోలింగ్ జరగనుంది. ఈఎన్నికకు సంబంధించి 25న కౌంటింగ్ చేసి ఫలితాల ప్రకటిస్తారు. జీహెచ్ఎంసీ ప్రధాన కార్యాలయంలోనే పోలింగ్, కుటింగ్ కు ఏర్పాట్లు చేశారు. న్నికకు ఎక్స్ అఫిషియో సభ్యులు, కార్పొరేటర్లకు రెండు వేరువేరు పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు- చేశారు. ఎంఐఎం, బీజేపీ పార్టీల మధ్య జరగనున్న ఎమ్మెల్సీ పోటీ జరగనుంది.. ఎంఐఎం అభ్యర్థిగా మీర్జా రియాజ్ ఉల్ హాసన్, బీజేపీ అభ్యర్థిగా గౌతమ్ రావు బరిలోకి దిగనున్నారు.. ఎన్నికలో మొత్తం ఓటర్లు సంఖ్య 112.. అందులో కార్పొరేటర్ల సంఖ్య 81ఎక్స్ ఆఫీషియో సభ్యుల సంఖ్య 31 ఉంది. పార్టీల వారిగా బలాబలాలు చూస్తే ఎంఐఎంకు 41 కార్పొరేటర్లు, 9 ఎక్స్ ఆఫీషియో సభ్యులు మొత్తం 50 మంది ఓటర్లు ఉన్నారు. బీజేపీకి 18 కార్పొరేటర్లు, 6 ఎక్స్ ఆఫీషియో సభ్యులు మొత్తం 24 మంది ఓట్లు ఉన్నాయి. కాంగ్రెస్ కు ఏడుగురు కార్పొరేటర్లు, ఏడుగురు ఎక్స్ ఆఫీషియో సభ్యులు మొత్తం 14 మంది ఉండగా బీఆర్ఎస్‌కు15 కార్పొరేటర్లు, 9 ఎక్స్ ఆఫీషియో సభ్యులు మొత్తం 24 మంది ఓటర్లు ఉన్నారు. సరిపడ సంఖ్య బలం లేకున్నా తొలిసారి హైదరాబాద్ స్థానిక సంస్థల ఎన్నికల బరిలో నిలిచింది బీజేపీ, 22 ఏళ్ళ తర్వాత హైదరాబాద్ జిల్లా స్థానిక సంస్థల ఎన్నికలకు పోలింగ్ జరగనుంది.



# మోడీ సౌదీ పర్యటన

## సౌదీలో ప్రధానికి జెట్ ఫైటర్లతో స్వాగతం

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 22 (ప్రభాత ఉదయం):** ప్రధాని నరేంద్రమోదీ మంగళవారం సౌదీ అరేబియా పర్యటనకు వెళ్లారు. ఈ సందర్భంగా అరుదైన సందర్భం చోటుచేసుకుంది. ఎన్నడూ లేనివిధంగా ఆ దేశం మోదీని ప్రత్యేకంగా స్వాగతించింది. మోదీ ప్రయాణిస్తున్న విమానం సౌదీ అరేబియా గగనతలంలోకి ప్రవేశించగానే.. రాయల్ సౌదీ ఎయిర్‌ఫోర్స్‌కు చెందిన ఎఫ్–15 విమానాలు దానిని అనుసరించి, సగౌరవంగా స్వాగతించాయి. దీనికి సంబంధించిన వీడియోను విదేశాంగశాఖ షేర్ చేసింది. రెండు దేశాల మధ్య రక్షణ సహకారాన్ని మరింత బలోపేతం చేసుకునే దిశగా అడుగులు పడతాయని ఈ ఆత్మీయ స్వాగతం చాటుతోంది. ప్రధాని రెండు

# ప్రజాస్వామ్యంలో పార్లమెంట్ సుప్రీమ్

## రాష్ట్రపతిని నిర్దేశించే అధికారం సుప్రీంకు లేదు


## తన వ్యాఖ్యలను సమర్థించుకున్న ఉపరాష్ట్రపతి

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 22 (ప్రభాత ఉదయం):** చట్టాలు చేయడం, సమస్యలు చర్చించడం ద్వారా పార్లమెంట్ మన ప్రజాస్వామ్యంలో అత్యున్నతమైన సంస్థ అని ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్‌కర్ అన్నారు. అన్నింటికీ పార్లమెంటును మించినది ఏదీ లేదని.. పార్లమెంటే అత్యున్నతమైనదని ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్‌కర్ అన్నారు. ఇటీవల సుప్రీంకోర్టు రాష్ట్రాల గవర్నర్లు అసెంబ్లీ ఆమోదించిన బిల్లులను తొక్కిపెట్టడంపైన ఆగ్రహం వ్యక్తం చేసింది. గవర్నర్లు గానీ, రాష్ట్రపతి గానీ శాసనసభ ఆమోదించిన బిల్లులను నిర్దేశ గడువులోపే పరిశీలించి ఆమోదించాలని తీర్పునిచ్చింది. గవర్నర్ రాష్ట్రపతికి బిల్లులని పంపినా.. మూడు నెలలోపే ఆ బిల్లులను క్లియర్ చేయాలని సుప్రీంకోర్టు ఆదేశించింది. తమిళనాడుకు చెందిన బిల్లులపై సుప్రీంకోర్టు చేసిన కీలక వ్యాఖ్యలపై ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్‌కర్ స్పందించారు. పార్లమెంటే సుప్రీం అని..రాష్ట్రపతి విధులకు సంబంధించి ఆదేశాలు ఇచ్చే అధికారం న్యాయవ్యవస్థకు లేదని వ్యాఖ్యానించారు. ఆయన చేసిన ఈ వ్యాఖ్యలపై విమర్శలు వెల్లువెత్తాయి. తాజాగా



విమర్శలపై మరోసారి ఆయన స్పందించారు. తాను అన్న వ్యాఖ్యలకు కట్టు–బడి ఉన్నట్లు చెప్పుకొచ్చారు. మంగళవారం ఢల్లీ యూనివర్సిటీలో జరిగిన ఓ కార్యక్రమంలో జగదీప్ ధన్‌కర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఇటీవల సుప్రీంకోర్టు తీర్పుపై తాను చేసిన వ్యాఖ్యలపై వస్తున్న విమర్శలపై స్పందించారు. రాజ్యాంగ వ్యవస్థ ప్రకారం ..మిగతా 2లో

# సివిల్స్ ఫలితాలు విడుదల




**న్యూఢిల్లీ ఏప్రిల్ 22 (ప్రభాత ఉదయం):** యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమీషన్ మంగళవారం విడుదల చేసింది. కేంద్ర ప్రభుత్వంలోని వివిధ శాఖల్లో మొత్తం వెయ్యికిపైగా ఐఎఎస్, ఐపిఎస్, ఐఎఫ్ఎస్ వంటి పోస్టుల భర్తీ కోసం గత ఏఢాది ఫిబ్రవరిలో యూపిఎస్‌సి నోటిఫికేషన్ విడుదల చేసింది. జూన్ 16వ తేదీన ప్రిలిమ్స్ పరీక్ష నిర్వహించిన యూపిఎస్‌సి సెప్టెంబర్ 20 నుంచి 29 తేదీ వరకూ మొయిన్స్ నిర్వహించింది. మొయిన్స్‌లో సత్తా చాటిన వారికి జనవరి 7 నుంచి ఏప్రిల్ 17 వరకు దశల వారిగా పర్సనల్ ఇంటర్వ్యూలు అయ్యాయి. తుది ఫలితాను మంగళవారం విడుదల చేసింది. 1009 మంది ఇందులో ఎంపిక కాగా.. జనరల్ కేటగిరీలో 335, ఇడబ్ల్యూఎస్ 109, ఒబిసి 318, ఎస్సి కేటగిరీలో 160, ఎస్టి కేటగిరలో 87 మంది ఎంపికయ్యారు. ఈ ఫలితాల్లో తెలుగు రాష్ట్రాలకు చెందిన పలువురు తమ సత్తా చాటారు. దేశంలో ప్రతిష్టాత్మక సర్వీసుల్కైన ఐఏఎస్, ఐపీఎస్, ఐఎఫ్ఎస్ సివిల్ సర్వీసులు సాధించాలని యువత కలలుకంటుంటారు. ప్రతీయేటా వేలాది మంది సివిల్స్ కోసం పోటీపడుతుంటారు. గత సంవత్సరం సివిల్స్ పరీక్షలకు హాజరై ఫలితాల కోసం ఎదురుచూస్తున్నవారికి యూపీఎస్సీ గుడ్ న్యూస్ అందించింది. యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ సివిల్ సర్వీసెస్ పరీక్షల తుది ఫలితాలను ప్రకటించింది. ఇండియన్ అడ్మినిస్ట్రేటివ్ సర్వీస్, ఇండియన్ ఫారిన్ సర్వీస్ , ఇండియన్ పోలీస్ సర్వీస్, వివిధ గ్రూప్ 'ఆ', గ్రూప్ 'ఇ' సెంట్రల్ సర్వీసెస్‌లకు నియామకాలకు మొత్తం 1,009 మంది అభ్యర్థులను ..మిగతా 2లో




రోడ్డును పరిశీలిస్తున్న ఎమ్మెల్యే కే ఆర్ నాగరాజు

## రోడ్డు వెడల్పు సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు చేస్తాం

### ఎమ్మెల్యే కే ఆర్ నాగరాజు

వరంగల్, ఏప్రిల్ 22 (ప్రభాతం ఉదయం బ్యూరో): వరంగల్ నగరంలోని హసన్పర్తి మండల ఎమ్మార్వో ఆఫీస్ నుంచి ఎల్లాపూర్ గ్రామం వరకు రోడ్డు చిన్నగా ఉండడంతో రోడ్డు ప్రమాదం జరుగు తున్నాయని, చాలా మంది మరణిస్తున్నారనీ స్థానికులు ఎమ్మెల్యే కే ఆర్ నాగరాజు కు అభ్యర్థన చేశారు. దీంతో వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు సంబంధిత అధికారులతో వివరాలు తెప్పించుకొని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి , సంబంధిత రోడ్డు భవనాలు శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి దృష్టికి తీసుకెళ్లడంతో వారు వెంటనే స్పందించి రోడ్డు ప్రమాదాల నుంచి కాపాడేందుకు తక్షణమే 2 కోట్ల నిధులు కేటాయించారు. వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు , కూడా చైర్మన్ ఇనుగాల వెంకటరామిరెడ్డి, నగర మేయర్ గుండు సుధారాణి , నేషనల్ హైవే, పోలీస్, మున్సిపల్, ఎలక్ట్రికల్, అధికారులతో కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి స్వయంగా పర్యవేక్షించి అధికారులకు పలు సలహాలు సూచనలు చేశారు. హనుమకొండ - కరీంనగర్ ప్రధాన రహదారిలోని నల్లగట్టు గుట్ట, పాత సినిమా టాకీస్, కట్టకోత మిషన్, పెద్ద చెరువు కట్ట సమీపంతో పాటు సీతంపేట క్రాస్ రోడ్ ప్రాంతాలలో నిత్యం తరచూ రోడ్డు ప్రమాదంలో జరుగుతూ చాలావరకు మరణిస్తున్నారనీ ఈ రోడ్డు మార్గంలో సెంట్రల్ లైటింగ్ , డివైడర్లు లేకపోవడమే ప్రమాదాల కారణమని ఎమ్మెల్యే నాగరాజు దృష్టి సారించి ప్రభుత్వానికి ప్రతిపాదన పెట్టి 2 కోట్ల రూపాయల నిధులు తీసుకొచ్చి రోడ్డు వెడల్పు సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు చేస్తామని తెలియజేయడంతో స్థానిక ప్రజానికం హర్షం వ్యక్తం చేస్తూ ఎమ్మెల్యే నాగరాజుకు నాయకులకు అధికారులకు కృతజ్ఞతలు ధన్యవాదాలు తెలియజేశారు. గత పాలకులు 10సం. లుగా ఎన్నో ప్రమాదాలు జరిగిన పట్టించుకున్న పాపాన పోలేద ని ఇప్పుడు కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ప్రజల ప్రాణాలను దృష్టిలో పెట్టుకొని దూర దృష్టితో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి నిధులు తీసుకొస్తే బీజేపీ బిఆర్ఎస్ నాయకులు మేము తీసుకొచ్చామని చెప్పుకోవడం చాలా సిగ్గు చేటు అన్నారు. ఈ కార్యక్రమంలో హనుమకొండ జిల్లా కిసాన్ అధ్యక్షుడు పింగిలి వెంకట్రాం నరసింహారెడ్డి, ఆత్మకూర్ ఏఎంసి వైస్ చైర్మన్ తంగెళ్ళపల్లి తిరుపతి, హసన్పర్తి మండల పార్టీ అధ్యక్షుడు పోరెడ్డి మహేందర్ రెడ్డి, డివిజన అధ్యక్షులు కనపర్తి కిరణ్, అయ్యాల రాంరెడ్డి, మండల, డివిజన్ గ్రామ స్థాయి నాయకులు కార్యకర్తలు వివిధ శాఖల ఉన్నతాధికారులు తదితరులు పాల్గొన్నారు.



## వరంగల్లో ఇంటర్ ఫలితాల్లో బాలికలదే హవా...!

వరంగల్ ,ఏప్రిల్ 22 (ప్రభాత ఉదయం బ్యూరో): వరంగల్ జిల్లాలో ఇంటర్మీడియట్ ప్రధమ ద్వితీయ సంవత్సరంలో వార్షిక ఫలితాల్లో బాలికలు పై చేయి సాధించారు. మొదటి సంవత్సరంలో మొత్తం 4967 మంది పరీక్షలు రాశారు. అందులో 2890 మంది ఉత్తీర్ణత సాధించారు. మొత్తం 58. 5% నమోదయింది. ఇందులో బాలికలు మొత్తం 2929 మందికి గాను 2039 మంది ఉత్తీర్ణత సాధించగా 68. 22% నమోదయింది. బాలురు మొత్తం 1978 మంది పరీక్షలు రాయగా 851మంది ఉత్తీర్ణులయ్యారు. 43. 02 శాతం నమోదయింది. అలాగే ఇంటర్ ద్వితీయ సంవత్సరము ఫలితాల్లో కూడా బాలికలు పై చేయి సాధించారు. మొత్తం 4743 మంది పరీక్షలు రాశారు. అందులో 3292 మంది విద్యార్థులు ఉత్తీర్ణులయ్యారు. బాలికలు మొత్తం 2877 మంది పరీక్షలో పాల్గొనగా 22 63 మంది విద్యార్థులు ఉత్తీర్ణులయ్యారు. దీంతో 78% నమోదయింది. బాలురు 1866 మంది పరీక్షలో పాల్గొనగా 1029 విద్యార్థులు ఉత్తీర్ణులయ్యారు.దీంతో 55.14% ఉత్తీర్ణత శాతం నమోదయింది.

## మహిళా సాధికారత కమిటీలో వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య



వరంగల్ ,ఏప్రిల్ 22 ( ప్రభాత ఉదయం బ్యూరో): లోక్ సభ, రాజ్యసభ సభ్యులతో కలిసి ఏర్పాటుచేసిన మహిళా సాధికారత కమిటీలో వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య ను సభ్యుర్యాలుగా నియమించారు. ఈ మేరకు లోక్ సభ సెక్రటరీ జనరల్ ఉత్పల్ కుమార్ సింగ్ ఒక బులెటిన్ విడుదల చేశారు. కమిటీ చైర్ పర్సన్ గా దగ్గుబాటి పురందేశ్వరి నియమితులయ్యారు. లోక్ సభ నుండి లవ్లీ ఆనంద్ మరో 17 మంది సభ్యులు ఉన్నారు. రాజ్యసభ నుండి సంగీతా బల్వంత్ సహా 9 మంది సభ్యులు ఉన్నారు.

## పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత: మంత్రి కొండా సురేఖ



వరంగల్ ,ఏప్రిల్ 22 (ప్రభాత ఉదయం బ్యూరో): పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్క పౌరుడి బాధ్యత అని ఆటవి పర్యావరణ దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ అన్నారు. మంగళవారం ప్రపంచ ధరిత్రి దినోత్సవం సందర్భంగా హైదరాబాదులో ఎర్త్ డే స్టూడెంట్, యూత్ఇన్ యాక్షన్ పోస్టర్ ను మంత్రి విడుదల చేశారు .ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ భూమి సమస్త జీవరాసులకు ఆధారమని పేర్కొన్నారు .పుడమితల్లి మానవాళి జీవనానికి అవసరమైన గాలి, నీరు, ఆహారము, ఉపాధి, కల్పిస్తుందన్నారు. సోలార్ ఎనర్జీలను అటవీ భూమిలలో ఏర్పాటు చేయనట్టు తెలిపారు. అలాగే దేవాలయాల ప్రాంగణాల్లో కూడా సోలార్ ఎనర్జీ ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు.

# కశ్మీర్‌లో పర్యాటకులపై ఉగ్ర పంజా

మొదటి పేజీ తరువాయి...

కోసం హెలికాప్టర్‌ను రంగంలోకి దించారు.

**ఘాతుకానికి పాల్పడింది ఎవరు?**
కశ్మీర్‌లో కొంతకాలం నుంచి పర్యాటకుల తాకిడి పెరిగిన నేపథ్యంలో ఉగ్రవాదులు ఈ దారుణానికి ఒడిగట్టినట్లు భద్రతా దళాలు భావిస్తున్నాయి. పాకిస్థాన్ కేంద్రంగా ఉగ్ర కార్యకలాపాలు సాగిస్తున్న 'లష్కరే తయ్యిబా' అనుబంధ విభాగం 'ద రెసిస్టెన్స్ ఫ్రంట్' ఈ దాడికి తెగబడినట్లు ప్రకటించుకుంది. సైనికుల దుస్తుల్లో వచ్చిన అయిదుగురు ముష్కరులు ఈ ఘాతుకానికి పాల్పడ్డారని తెలుస్తోంది. కాల్పుల అనంతరం సమీప అడవుల్లోకి పారిపోవడంతో భద్రతా సిబ్బంది గాలిస్తున్నారు.

**అమర్‌నాథ్ యాత్రను అడ్డుకునే కుట్ర**
అమర్‌నాథ్ యాత్రకు పెద్దఎత్తున రిజిస్ట్రేషన్లు జరిగాయన్న సమాచారం నేపథ్యంలో ఉగ్రవాదులు రెచ్చిపోయారు. 38 రోజులపాటు కొనసాగే అమర్ నాథ్ యాత్ర జులై 3నుంచి ప్రారంభం కానుంది. దేశం నలుమూలల నుంచి లక్షల మంది యాత్రికులు రెండు మార్గాల్లో అమర్‌నాథ్ హిమలింగం దర్శనానికి వెళ్తుంటారు. ఈ మార్గాల్లో ఒకటి అనంత్‌నాగ్ జిల్లాలో పహల్గాం నుంచి 48 కి.మీ. దూరం ఉండగా, మరొకటి గందర్బల్ జిల్లా బాల్తాల్ నుంచి 14 కి.మీ. దూరం ఉ ంటుంది.

**నేడు పహల్గాంకు అమిత్ షా**
సౌదీ అరేబియా పర్యటనలో ఉన్న ప్రధాని మోదీ ఉగ్రదాడిని ఖండించారు. కేంద్ర హోంమంత్రి అమిత్‌షాతో ఫోన్లో మాట్లాడారు. అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని సూచించారు. ఘటనాస్థలాన్ని సందర్శించాలన్న ప్రధాని ఆదేశంతో హోంమంత్రి అమిత్ షా హుటాహుటిన మంగళవారం రాత్రి శ్రీనగర్‌కు చేరుకున్నారు. భద్రతా సంస్థల ఉన్నతాధికారులతో సమావేశమై పరిస్థితులను సమీక్షించారు. ఆయన వెంట జమ్మూకశ్మీర్ లెఫ్టినెంట్ గవర్నర్ మనోజ్‌సిన్హా కూడా ఉన్నారు. బుధవారం అమిత్ షా పహల్గాంకు వెళ్లనున్నారు. ఉగ్రవాదుల దుశ్చర్యపై భారత పర్యటనలో ఉన్న అమెరికా ఉపాధ్యక్షుడు జె.డి.వాన్స్ సహా పలువురు నేతలు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. దాడిని ఇజ్రాయెల్ తీవ్రంగా ఖండించింది.

గాయపడిన వారిని ఆసుపత్రికి తీసుకొచ్చిన భద్రతా సిబ్బంది

క్షమించరాని ఘటన: రాష్ట్రపతి ముర్ము 'పర్యాటకులపై కాల్పులు అత్యంత హేయమైన చర్య. అమాయక పౌరులను లక్ష్యంగా చేసుకోవడం భయానకం. ఇది క్షమించరానిది. బాధిత కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలుపుతున్నా. గాయపడినవారు త్వరగా కోలుకోవాలని ప్రార్థిస్తున్నా'.

దాడిలో గాయపడిన మహిళ

దృఢసంకల్పంతో ఉగ్రనిర్మూలన: ప్రధాని మోదీ 'అత్యంత హేయమైన దాడికి పాల్పడిన హంతకులు, వెనుక ఉన్నవారిని చట్టం ముందుకు తీసుకొస్తాం. వారిని వదిలిపెట్టబోం. ఉగ్రమూకల ఎజెండా ఎప్పటికీ విజయవంతం కాదు. ఉగ్రవాదంపై పోరాడాలనే మా సంకల్పం దృఢమైనది. మరింతగా బలపడుతుంది'.

**మనుషులు కాదు మృగాలు: ఒమర్**
పహల్గాంలో పర్యాటకులపై ఉగ్రదాడిని జమ్మూకశ్మీర్ సీఎం ఒమర్ అబ్దుల్లా ఖండించారు. దీనిని హేయమైన చర్యగా పేర్కొన్నారు. దాడికి పాల్పడినవారు మానవ మృగాలని, ఘటనను ఖండించేందుకు మాటలు రావడం లేదని పేర్కొన్నారు. ఉగ్రదాడిని పీపుల్స్ డెమోక్రటిక్ పార్టీ అధినేత్రి మెహబూబా ముఫ్తీ ఖండించారు.
కశ్మీర్‌లో జరిగిన ఉగ్రదాడిలో హైదరాబాద్‌కు చెందిన కేంద్ర ప్రభుత్వ ఉద్యోగి మృతిచెందారు. కోఠిలోని సబ్సిడరీ ఇంటెలిజెన్స్ బ్యూరో(ఎస్ఐబీ) కార్యాలయంలో సెక్షన్ అధికారిగా విధులు నిర్వహిస్తోన్న మనీశ్‌రంజన్ కుటుంబ సభ్యులతో కలిసి కశ్మీర్ పర్యటనకు వెళ్లారు. భార్య, ఇద్దరు పిల్లల ముందే ఆయన్ని ఉగ్రవాదులు కాల్చిచంపినట్లుగా తెలుస్తోంది. కుటుంబ సభ్యులను మాత్రం వదిలిపెట్టి ఆయన ఐడీ కార్డు చూసి మరీ కాల్పులు జరిపారని చెబుతున్నారు. బిహార్‌కు చెందిన మనీశ్...ఉద్యోగ రీత్యా హైదరాబాద్‌లో ఉంటున్నారు.

# మోడీ సౌదీ పర్యటన


మొదటి పేజీ తరువాయి...

రోజుల పర్యటనలో భాగంగా ఈ రోజు సౌదీ వెళ్లారు. ఇంధనం, వాణిజ్యం, రక్షణ వంటి పలు కీలక రంగాల్లో పరస్పర సహకారాన్ని మరింత బలోపేతం చేసుకోవడం లక్ష్యంగా ఈ పర్యటన సాగనుంది. మోదీ, సౌదీ అరేబియా యువరాజు మొహమ్మద్ బిన్ సల్మాన్‌ల నడుమ ఇటీ-వల జరిగిన చర్చల తర్వాత ఇరుపక్షాల మధ్య పలు ఒప్పందాలు కుదిరాయి. భారత్, సౌదీ అరేబియాల మధ్య ఇప్పటికే బలమైన వ్యూహాత్మక భాగస్వామ్యం ఉంది. సౌదీ అరేబియా యువరాజు మొహమ్మద్ బిన్ సల్మాన్ ఆహ్వానం మేరకు ప్రధాని మోదీ జెడ్డాలో ల్యాండ్ అయ్యారు. దీనిపై ప్రధాని ఎక్స్ వేదికగా స్పందించారు. 'ఈ పర్యటన రెండు దేశాల మధ్య స్నేహాన్ని మరింత బలోపేతం చేయనుంది. ఈ రోజు, రేపు పలు కార్యక్రమాల్లో పాల్గొనేందుకు ఎదురుచూస్తున్నానుని చెప్పారు. మోదీ ఆ దేశానికి వెళ్లడం ఇది మూడోసారి కావడం విశేషం. ఇటీవల సౌదీతో మనబంధం బలోపేతం కావడంతో

## ప్రజాస్వామ్యంలో పార్లమెంట్ సుప్రీమ్

మొదటి పేజీ తరువాయి...

తాను మాట్లాడిన ప్రతి మాట.. అత్యున్నతమైన జాతి ప్రయోజనాలతో చేసిందే అని అన్నారు. పార్లమెంటే అత్యున్నతమైనది.. న్యాయవస్థ 'సూపర్ పార్లమెంట్' పాత్రను పోషించలేదు, కార్యనిర్వాహక వర్గంలోకి ప్రవేశించలేదు అని అన్నారు. ఈ మేరకు దేశ సర్వోన్నత న్యాయస్థానంపై ఉప రాష్ట్రపతి, రాజ్యసభ ఛైర్మన్ జగదీప్ ధన్‌ఖర్ మరోసారి తీవ్ర వ్యాఖ్యలు చేశారు. సుప్రీంకోర్టు కంటే పార్లమెంటే ఎక్కువ అని వ్యాఖ్యానించారు. రాజ్యాంగ పరమైన అంశాల్లో ఎన్నికైన ప్రజాప్రతినిధులే అల్టిమేట్ మాస్టర్స్ అని పేర్కొన్నారు. పార్లమెంట్ కంటే అత్యుత్తమమైంది ఉందని రాజ్యాంగంలో ఎక్కడా లేదన్నారు. పార్లమెంటే అన్నింటికీ సుప్రీం అని తేల్చి చెప్పారు. ఇందిరాగాంధీ విధించిన ఎమర్జెన్సీ సమయంలో ప్రాథమిక హక్కుల ఉల్లంఘన జరిగిందని గుర్తుచేశారు.




అంజయ్య గౌడ్‌కు మిఠాయి తినిపిస్తున్న భార్య.. మిఠాయి తినిపిస్తున్న మనుమ రాళ్లు

## ఘనంగా జి అంజయ్య గౌడ్ జన్మదిన వేడుకలు

బుద్వేల్, ఏప్రిల్ 22(ప్రభాత ఉదయం): వ్యవసాయ శాఖలో ఏ ఈ ఓ గా ఉద్యోగం చేసి పదవీ విరమణ పొందిన ఉద్యోగ సంఘం నాయకులు, బుద్వేల్ వాస్తవ్యులు జి. అంజయ్య గౌడ్ జన్మదిన వేడుకలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. కుటుంబ సభ్యులు, స్నేహితులు, శ్రేయోభిలాషులు ఆయన చేత కేక్ కట్ చేయించి మిఠాయిలు తినిపించారు. ఉద్యోగ సంఘం నాయకులు గా ఆయన అనేక మందికి సహకారం అందచేసారని గుర్తు చేసుకున్నారు. నేడు రాజేంద్రనగర్ సర్కిల్ మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి ఉత్సవాల నిర్వహణ కమిటీ కి సలహాదారుగా, బుద్వేల్ శ్రీ కుసుమ హరనాథ బాబా మందిరం సలహాదారుగా జి. అంజయ్య గౌడ్ ఉన్నారన్నారు. ఇలాంటి జన్మదినాలెన్నో అంజన్న జరుపుకోవాలని, దేవుడు ఆయనకు ఆయురారోగ్యాలు, సుఖ సంతోషాలు ప్రసాదించాలనీ భగవంతున్ని వేడుకున్నారు.



శ్రేయోభిలాషులు



రాజ్ కుమార్..



ఆర్ సాయి కుమార్

## ఇంటర్ ఫలితాలలో రాజేంద్రనగర్ గిరిజన గురుకులాల విద్యార్థుల ప్రతిభ

**రాజేంద్రనగర్, ఏప్రిలో22(ప్రబాత ఉదయం): మంగళవారం ప్రకటించిన ఇంటర్మీడియెట్ పరీక్షా ఫలితాలలో రాజేంద్రనగర్ లోని గిరిజన సంక్షేమ గురుకుల కళాశాల (ఐఐటీ స్టడీ సెంటర్) లో చదివిన విద్యార్థులు ప్రతిభ కనబరిచారు. కళాశాలలో చదువుతున్న 177 మంది విద్యార్థులు ఇం టర్ పరీక్షలు రాయగా వారిలో 169 మంది ఏ గ్రేడ్ లో ఉత్తీర్ణులైనట్లు కళాశాల ప్రిన్సిపాల్ విజయరామిరెడ్డి . వైస్ ప్రిన్సిపాల్ విజయేందర్ రెడ్డి లు తెలిపారు. ఎనిమిది మంది విద్యార్థులు బి గ్రేడ్ సాదించారన్నారు.**

**ప్రతిభ కనబరిచిన విద్యార్థులు :**

ఇంటర్ ద్వితీయ సంవత్సరం ఎంపీసీలో బూక్యా రాజకుమార్ 1000 మార్కులకు గాను 987 మార్కులు సాదించి ప్రదమ స్థానంలో నిలిచారు. బోడ సతీష్ కు 985 మార్కులు, శంకరుడు కు 985 మార్కులు. ఆశీష్ పునీత్ కు 984 మార్కులు. పవన్ కళ్యాణ్ కు 984 మార్కులు, చెర్ల ప్రేంకుమార్ కు 984 మార్కులు వచ్చాయి

**బైపీసీ లో....**

బైపీసీ లో ఆర్ సాయికుమార్ 1000 మార్కులకు గాను 986 మార్కులు సాదించి ప్రధమ స్థానం లో నిలిచారు. బానోత్ దిలీప్ కు 982 మార్కులు, పత్తావత్ సందీప్ కు 982 మార్కులు వచ్చాయి.

**ప్రదమ సంవత్సరంలో.**

ఎంపీసీ మొదటి సంవత్సరంలో రమావత్ సిపాయి కి 470 మార్కులకు గాను 467 మార్కులు వచ్చాయి. కె.నర్సింహ్మాకు 466 మార్కులు, రమావత్ రాహుల్ కు 466 మార్కులు, కె. శివ రామ క్రిష్ణ కు 465 మార్కులు, ఎ.సాయి కుమార్ కు 464 మార్కులు వచ్చాయి. బైపీసీ మొదటి సం వత్రంలో 440 మార్కులకు గాను బి.ప్రశాంత్ కు 436 మార్కులు వచ్చాయి. ఆర్.నితిన్ కు 435 మార్కులు. ఎన్. సురేశ్ కు 434 మార్కులు వచ్చాయి.



ప్రజలను సమస్యలు అడిగి తెలుసుకుంటున్న జలమండలి ఈ డి మయాంక్ మిట్టల్



ఫిర్యాదుల రిజిస్టర్ పరిశీలిస్తున్న ఈ డి

## తార్నాకలో పర్యటించిన జలమండలి ఈడీ మయాంక్ మిట్టల్

తార్నాక, ఏప్రిల్ 22(ప్రభాత ఉదయం) జలమండలి ఓ అండ్ ఎం డివిజన్-7 పరిధిలోని తార్నాకలో ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ మయాంక్ మిట్టల్ పర్యటించారు. డివిజన్ పరిధిలో వాటర్ సప్లై, సీవరేజ్, రెవెన్యూ బిల్లింగ్, కలెక్షన్, ఎంసీసీ ఫిర్యాదుల పరిష్కారం తదితర అంశాలపై సమీక్ష నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జీఎం వినోద్ కుమార్, డీజీఎం ఇతర అధికారులు పాల్గొన్నారు.

## సివిల్స్ ఫలితాలు విడుదల

మొదటి పేజీ తరువాయి...

ఎంపిక చేశారు. ఫలితాల్లో శక్తి దూబే ఫస్ట్ ర్యాంక్ కైవసం చేసుకుంది. తెలుగు రాష్ట్రాల నుంచి ఇ. సాయి శివాని 11, బన్నా వెంకటేశ్ 15, అభిషేక్ శర్మ 38, రావుల జయసింహారెడ్డి46, శ్రవణ్ కుమార్ రెడ్డి 62 , సాయి చ్కైతన్య జాదవ్ 68, ఎన్ చేతన్ రెడ్డి 110, చెన్నం రెడ్డి శివగణేష్ రెడ్డి 119వ ర్యాంకులతో సత్తాచాటారు.

# ఇందిరాగాంధీ కో ఆపరేటివ్ హౌసింగ్ సొసైటీలో ఆనధికార షెడ్ల కూల్చివేత

### మిగతా ప్రాంతాలలోని షెడ్ల పరిస్థితేంటి అని ప్రశ్నిస్తున్న ప్రజలు .. చర్యలు తీసుకుంటామంటున్న డిప్యూటీ కమిషనర్ కె. రవి కుమార్





ఇందిరా గాంధీ కో-ఆపరేటివ్ హౌసింగ్ సొసైటీలో అనధికారికంగా వెలిసిన షెడ్లను కూల్చివేస్తున్న అధికారులు



డిప్యూటీ కమిషనర్ కె రవికుమార్

రాజేంద్రనగర్, ఏప్రిల్ 22(ప్రభాత ఉదయం): రాజేంద్రనగర్ సర్కిల్ మదుభన్ కాలనీని అనుకుని ఉన్న ఇందిరాగాంధీ కో ఆపరేటివ్ హౌసింగ్ సోసైటీ రెసిడెన్షియల్ ఏరియాలో అనధికారికంగా వెలసిన ఐదు భారీ షెడ్లను మంగళవారం టౌన్ ప్లానింగ్ అధికారులు కూల్చివేశారు. నివాస సముదాయాలలో పరిశ్రమల షెడ్లను వేయడంతో ఈ కూల్చివేత్తలు చేపట్టారు. ఇందిరాగాంధీ కో ఆపరేటివ్ హౌసింగ్ సోసైటీ లో సుమారు రెండు వందల షెడ్లు ఉన్నాయని, వారందరికి నోటీసులు ఇస్తున్నామని అధికారులు తెలిపారు. నివాస సమ దాయాలలో ఎవరు పరిశ్రమల షెడ్లు వేయవద్దన్నారు.

**లబో దిబో మంటున్న బాధితులు :**

ఇందిరాగాంధీ కో ఆపరేటివ్ హౌసింగ్ సొసైటీ లో తాము స్థలాలు కొనుగోలు చేసి కుటీర పరిశ్రమలు ఏర్పాటు చేసుకోవడానికి షెడ్లు వేసుకుంటే వాటిని అధికారులు కూల్చివేస్తున్నారని బాధితులు లబోదిబో మంటున్నారు. రాజేంద్రనగర్ సర్కిల్ లో చాలా చోట్ల పరిశ్రమల షెడ్లు ఉన్నప్పటికి మళ్లీ మళ్లీ ఇందిరాగాంధీ కో ఆపరేటివ్ హౌసింగ్ సోసైటీ లోనే కూల్చివేత్తలు చేసు న్నారని వాపోతున్నారు.

**వీటి పరిస్థితేంటి ?**

రాజేంద్రనగర్ సర్కిల్ లక్ష్మీగూడ ఎర్రకుంట క్రింది భాగంలో సుమారు వంద వరకు అనధికార పరిశ్రమల షెడ్లు ఉన్నాయి. అవి కూడా జనావాసాల మధ్య ఉన్నాయి. వాటి జోలికి అధికారులు వెళ్లడం లేదు. అత్తాపూర్ నుంచి పీడీపీ చౌరస్తా కు వెళ్లే ప్రధాన మార్గంలో మంత్రా మాల్ కు విశాల్ మార్ట్ కు మధ్యన పెద్ద షెడ్డు ప్రస్తుతం వేస్తున్నారు.. ఆ షెడ్డు జోలికి కూడా అధికారులు వెళ్లడం లేదు.

హైదర్ గూడ చౌరస్తాలో పిల్లర్ నెంబర్ 145 వద్ద భారీ షెడ్డును ప్రస్తుతం వేస్తున్నారు. దానిపై ఎలాంటి చర్యలు తీసుకోలేదు.

**అనధికారికంగా నిర్మిస్తున్న అన్ని షెడ్లకు నోటీసులు ఇచ్చి చర్యలు తీసుకుంటాం : డిప్యూటీ కమిషనర్ కె. రవి కుమార్**

ఇందిరాగాంధీ కో ఆపరేటివ్ హౌసింగ్ సోసైటీ లో నివాసాల కోసం కొనుగోలు చేసిన స్థలాలలో పరిశ్రమల షెడ్లు వేస్తున్నారు. అందుకే కూల్చివేస్తున్నాం. చాలా షెడ్లు ఆ ప్రాంతంలో ఉన్నప్పటికి నోటీసులు ఇస్తున్నాం. మా దగ్గర సరిపోని సిబ్బంది లేకపోవడం వల్ల అన్నింటిని కూల్చ లేకపోతున్నాం. లక్ష్మీగూడ ఎర్రకుంట క్రింది బాగంలో ఉన్న పరిశ్రమల షెడ్లను కూడా పరిశీలిస్తాం. హైదర్ గూడ చౌరస్తా లో నిర్మిస్తున్న షెడ్డుతో పాటు మంత్రా మాల్ పక్కన ఉన్న షెడ్డుకు కూడా నోటీసులు ఇస్తాం. ఉన్నతాధికారులకు కూడా ఈ విషయాన్ని చెప్పాం. అనుమతి లేని షెడ్లు ఎక్కడ వేసినా ఊపేక్షించేది లేదు. అన్నింటిపై చర్యలు తీసుకుంటాం. మంగళవారం నిర్వహించిన కూల్చివేతలలో రాజేంద్రనగర్ సర్కిల్ టౌన్ ప్లానింగ్ ఏసీపీ శ్రీదర్ పాల్గొన్నారు.




మూసిలో గుర్రపు డెక్క తొలగిస్తున్న జిహెచ్ఎంసి సిబ్బంది

# అత్తాపూర్ మూసిలో గుర్రపు డెక్క తొలగించే పనులు ప్రారంభం

### గుర్రపు డెక్కపై జిహెచ్ఎంసి యుద్ధం
### మూడు నెలలపాటు స్పెషల్ ఆపరేషన్

రాజేంద్రనగర్,ఏప్రిల్ 22(ప్రభాత ఉదయం) మూసీ నదిని కబలిస్తున్న గుర్రపు డెక్క నిర్మూలనకు జిహెచ్ఎంసి అధికారులు యుద్ధ ప్రాతిపదికన చర్యలు చేపట్టారు.ప్రజల పాలిట శాపంగా మారిన దోమల ఉత్పత్తికి మూలమైన గుర్రపు డెక్కను పూర్తిగా తొలగించడానికి సుదీర్ఘమైన ప్రణాళికతో పనులు ప్రారంభించారు.అత్తాపూర్ డివిజన్ నుంచి మొదలుకొని మలక్ పేట వరకు మూసికి ఉత్తర,దక్షిణ దిక్కులలో హిటాచిలతో గుర్రపు డెక్కన్ తొలగించే కార్యక్రమం సోమవారం నుంచి మొదలైంది.దీనికి తోడు దోమల గుడ్ల ఉత్పత్తిని నివారించడానికి డ్రోన్ల సహాయంతో యాంటీ లార్వల్ల ఆపరేషన్ చేస్తున్నారు.అత్తాపూర్ డివిజన్ పరిధిలో ప్రారంభమైన ఈ గుర్రపు డెక్క ఆపరేషన్ ను ఎంటమాలజీ విభాగం అధికారీ నామాల శ్రీనివాస్ తో పాటు సహాయ అధికారులు లక్ష్మీనారాయణ, ఉదయ్ ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నారు.గుర్రపు డెక్క తొలగింపు ఆపరేషన్ మూడు నెలల పాటు నిరంతరంగా కొనసాగుతుందని చార్మినార్ జోనల్ కమిషనర్ వెంకన్న వెల్లడించారు.పౌర సంఘాల అభ్యర్థులను మన్నించి యుద్ధ ప్రాతిపదికన గుర్రపుటేక తొలగింపు కార్యక్రమం చేపట్టినందుకు లక్ష్మీరామ్ హరన్ అసోసియేషన్ ప్రతినిధులు అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు.






ఇంటర్ ఫలితాల్లో ప్రతిభ చాటిన విద్యార్థులను అభినందిస్తున్న కళాశాల యాజమాన్యం

# ఇంటర్ ఫలితాలలో ప్రతిభ చాటిన శ్రీ మేధా కళాశాల విద్యార్థులు

రాజేంద్రనగర్,ఏప్రిల్ 22(ప్రభాత ఉదయం)రాష్ట్ర ప్రభుత్వం మంగళవారం విడుదల చేసిన ఇంటర్ ప్రథమ, ద్వితీయ సంవత్సర పరీక్ష ఫలితాలలో అత్తాపూర్ శ్రీ మేధా జూనియర్ కాలేజ్ విద్యార్థులు ప్రభంజనం సృష్టించారు. శ్రీ మేధా కాలేజ్ విద్యార్థులు అత్యద్భుతమైన ఫలితాలు సాధించారని విద్యాసంస్థల ఛైర్మన్ అయ్యన్న బాబు తెలిపారు.కళాశాలలో మంగళవారం విద్యార్థులను ప్రత్యేకంగా అభినందించారు.ఈ సందర్భంగా ఫలితాల వివరాలను వెల్లడించారు.ఇంటర్ ద్వితీయ సంవత్సరంలో అధితి 993 మార్కులు సాధించింది. ఇంటర్ ప్రథమ సంవత్సరం పరీక్ష ఫలితాలలో సయ్యద్ నీదా షమ్రీన్ కు 492 మార్కులు,కార్తీక్ 487,భవేష్ చౌదరి 466,శబ్నం భైర్వ432 మార్కులు సాధించారని చెప్పారు.రాజేంద్రనగర్‌లో ప్రథమ స్థానాన్ని కైవసం చేసుకోవటంతో పాటు అత్యద్భుతమైన ఫలితాలు సాధించటానికి నిదర్శనమని తెలియజేశారు.ఓవరాల్ గా 95% ఉత్తీర్ణత సాధించామని తెలిపారు.ఈ ఫలితాలను సాధించిన విద్యార్థులకు,సిబ్బందికి అభినందనలు, తల్లిదండ్రులకు,శ్రేయోభిలాషులకు ధన్యవాదాలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో విద్యాసంస్థల డైరెక్టర్స్ రమేష్ బాబు,ప్రిన్సిపల్ సుజాత,ప్రవీణ్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.



ఇంటింటికి బిఆర్ఎస్ నాయకుల పర్యటన

# మణికొండలో తరపున సమస్యల పరిష్కారానికి కృషి

### మణికొండ మున్సిపాలిటీ పార్టీ అధ్యక్షులు సీతారాం ధూళిపాళ

మణికొండ,ఏప్రిల్22(ప్రభాత ఉదయం) మణికొండలో బీఆర్ఎస్ పార్టీ తరపున సమస్యల పరిష్కారానికి గుడ్ మార్నింగ్ మణికొండ పేరిట సమస్యలను పరిష్కరించడం జరుగుతుందని మణికొండ మున్సిపాలిటీ పార్టీ అధ్యక్షులు సీతారాం ధూళిపాళ అన్నారు.భారత రాష్ట్ర సమితి పార్టీ స్థానిక నాయకులు ప్రజాబిప్రాయ సేకరణలో భాగంగా మంగళవారం సెక్రటేరియట్ కాలనీ అంతర్గత వీధి నెంబర్ 8 లో సందర్శించారు.ఈ మేరకు నందనా రెసిడెన్సీ ముందు గత కొంతకాలంగా ఎల్టీ విద్యుత్ వైర్లు ప్రమాదకరంగా ఉన్నాయని పరిష్కరించాలన్నారు.అంతేకాకుండా సమయపాలన లేని విద్యుత్ కోతలు,ప్రమాదకరంగా విద్యుత్ వైర్ల సమస్యలు వేధిస్తున్నాయన్నారు. అంతేకాకుండా ఆర్సీసీ రోడ్డు వేసేటప్పుడు డ్రైనేజ్ లైన్లు క్రిందికి,రోడ్డుమో పైకి వేశారన్నారు.దీంతో వాహనదారులు ఇబ్బంది పడుతున్నారని వివరించారు.వీధి శుభ్రతకు మున్సిపల్ అధికారులు ప్రాధాన్యత ఇవ్వడం లేదని,వారానికి ఒకసారి కూడా వీధులను శుభ్రం చేయడం లేదన్నారు.ట్రాఫిక్ సమస్య తీవ్రంగా ఉందని,అందుకు కారణమైన అమ్మవారి ఆలయం ఎదురుగా బార్,వైన్స్ లను వెంటనే తరలించాలని తెలిపారు.ఈ సమస్యలన్నింటిని పరిష్కరించాలని సంబంధిత అధికారులను డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో కుంబగళ్ళ ధనరాజ్,గుట్టమీది నరేందర్,ఉపేంద్రనాథ్ రెడ్డి,బుద్ధోలు బాబు,గోరుకంటి విఠల్,సుమనళిని,కోడిచెర్ల దేవేందర్,శ్రీనివాస్ చారి,బిట్లుగా రాజు తదితరులు పాల్గొన్నారు.



పేద మహిళ ఇంట్లో సన్న బియ్యం భోజనం చేస్తున్న అత్తాపూర్ డివిజన్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు భాస్కర్ గౌడ్

# కాంగ్రెస్ హాయంలోనే పేదలకు న్యాయం

### అత్తాపూర్ డివిజన్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు ఎం భాస్కర్ గౌడ్

రాజేంద్రనగర్, ఏప్రిల్ 22(ప్రభాత ఉదయం) కాంగ్రెస్ హయాంలోనే పేదలకు సంక్షేమ పథకాలు లబ్ధి చేకూరి న్యాయం జరుగుతుందని అత్తాపూర్ డివిజన్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు ఎం భాస్కర్ గౌడ్ అన్నారు. మంగళవారం అత్తాపూర్ డివిజన్లో ప్రభుత్వం అందించిన సన్నబియ్యం తో వండిన భోజనాన్ని కాంగ్రెస్ నాయకులు భాస్కర్ గౌడ్ తిన్నారు. ఈ సందర్భంగా భాస్కర్ గౌడ్ మాట్లాడుతూ... కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత నూతనంగా ఏర్పరచిన సన్నబియ్యం పథకం ద్వార ప్రతి పేదవాడికి కడుపునిండా అన్నం లభిస్తుందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి , మంత్రులందరికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.ద

# ఇంటర్ ఫస్ట్ ఇయర్‌లో ప్రతిభ చాటిన విద్యార్థి ఆర్యన్ చవాన్



రాజేంద్రనగర్, ఏప్రిల్ 22 (ప్రభాత ఉదయం) రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలోని ఇంటర్ పరీక్షలలో అత్తాపూర్ లక్ష్మీ రామ్ హరన్ అపార్ట్మెంట్ వాసి ఆర్యన్ చవాన్ ప్రతిభ చాటారు. చైతన్య కాలేజీ విద్యార్థి ఆర్యన్ చవాన్ ఇంటర్ చదివాడు. ఆర్యను అపార్ట్మెంట్ వాసులు అభినందించారు. భవిష్యత్తులో ఆర్యన్ ఉన్నత విద్యలో రాణించాలని ఆకాంక్షించారు.

# సులేమాన్ నగర్ డివిజన్ బీఆర్ఎస్ యూత్ ఉపాధ్యక్షునిగా మొహమ్మద్ ముజీహిద్



రాజేంద్రనగర్, ఏప్రిల్22 (ప్రభాత ఉదయం) సులేమాన్ నగర్ డివిజన్ లో బీఆర్ఎస్ బలోపేతానికి కృషి చేస్తానని సులేమాన్ నగర్ డివిజన్ మొహమ్మద్ జహీరుద్దీన్ తెలిపారు. మంగళవారం డివిజన్ పార్టీ యూత్ ఉపాధ్యక్షునిగా మొహమ్మద్ ముజేహిద్ నియమిస్తూ నియామక పత్రం అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...పార్టీ తనపై నమ్మకంతో బాధ్యతలు అప్పగించడం సంతోషంగా ఉందని అన్నారు.పార్టీ బలోపేతంపై దృష్టి సారిస్తూ అందరినీ కలుపుకొని పని చేస్తామన్నారు.ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు అబ్దుల్ రెహమాన్,మొహమ్మద్ గౌస్,షకీల్,దస్తగిరి,నవాజ్ పాల్గొన్నారు.



ఇంద్రన్న చిత్ర పటానికి నివాళులు అర్పిస్తున్న ఆయన తనయులు, బీ ఆర్ ఎస్ రాజేంద్రనగర్ నియోజకవర్గ ఇంచార్జి పట్లోళ్ల కార్తీక్ రెడ్డి, బీ ఆర్ ఎస్ రాజేంద్రనగర్ సర్కిల్ ఇంచార్జి కొలన్ సుభాష్ రెడ్డి, కార్పొరేటర్ పి అర్చన జయప్రకాష్ తదితరులు



గాంధీ నగర్‌లో ఇంద్రన్న విగ్రహానికి నివాళులు అర్పిస్తున్న దుంబాల ఉమా రెడ్డి, పచ్చ శ్రీనివాసులు

# ప్రజల గుండెల్లో చిరస్థాయిగా చోటు సంపాదించుకున్న నాయకుడు స్వర్గీయ ఇంద్రారెడ్డి


రాజేంద్రనగర్, ఏప్రిల్ 22( ప్రభాత ఉదయం): తాను మరణించి 25 సంవత్సరాలు అవుతున్నా, రంగారెడ్డి జిల్లా ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయిన వ్యక్తి హెూంశాఖ మాజీ మంత్రి స్వర్గీయ పట్లోళ్ల ఇంద్రారెడ్డి అని ఆయన తనయుడు, బీఆర్ఎస్ రాజేంద్రనగర్ నియోజకవర్గం ఇం చార్జి పట్లోళ్ల కార్తీక్ రెడ్డి అన్నారు. బీఆర్ఎస్ రాజేంద్రనగర్ సర్కిల్ కన్వీనర్ కొలన్ సుభాష్ రెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం రాజేంద్రనగర్ సర్కిల్ పీడీపీ చౌరస్తాలో ఇంద్రారెడ్డి వర్ధంతి వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా స్వర్గీయ ఇంద్రారెడ్డి చిత్రపటానికి కార్తీక్ రెడ్డి పూల మాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, రంగారెడ్డి జిల్లా లో స్వర్గీయ ఇంద్రారెడ్డి కి నేటి కి అభిమానులు ఉన్నారన్నారు. ఆయన పేదల కోసం ఎప్పుడు తపిం చేవారని మా అమ్మ చెబుతుంటారని గుర్తు చేసుకున్నారు. కోకుంట్ల గ్రామంలో సర్పంచ్ గా పోటీ చేయడంతో పాటు ఉస్మానియా విశ్వవిద్యాలయం లా కళాశాల అధ్యక్షునిగా పనిచేశారని, ఆయనకు చిన్ననాటి నుంచే రాజకీయాలన్నా, సమస్యల సాధన కోసం పోరాడటం అన్నా ఇష్టం గా ఉండేదని గుర్తు చేశారు. ఇంద్రారెడ్డి ఆశయాల సాధన కోసమే తాము రాజకీయాలలో ఉన్నామన్నారు. నిత్యం ప్రజల సమస్యల పరిష్కారం, ఆపదలో ఉన్న వారిని అదుకోవడం తమ పనిగా పెట్టుకుని ముందుకు సాగుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో రాజేంద్రనగర్ డివిజన్ కార్పోరేటర్ పి.అర్చన జయప్రకాష్, మైలార్దేవుపల్లి. రాజేంద్రనగర్ డివిజన్ల బీఆర్ఎస్ అధ్యక్షులు ఎస్.వెంకటేశ్, పోరెడ్డి ధర్మారెడ్డి, సీనియర్ నాయకులు జాలిగం చిత్తారి, రావుల జం గయ్య, వనం శ్రీరాంరెడ్డి, లక్ష్మీ రాజ్, బండ రాజేశ్ యాదవ్, జహీర్ ఖాన్, పి.రమేశ్ చారి, దుంబాల ఉమారెడ్డి, పి.జీవన్ దాస్, పచ్చ శ్రీనివాసులు, సోమ శ్రీనివాస్ గుప్తా, ఎస్. అశోక్, దేవదాస్, కొత్త రాజశేఖర్ రెడ్డి , వాసు, గుమ్మకొండ హనుమంతురెడ్డి, నాగని సురేశ్ లతో పాటు పెద్ద ఎత్తున బీఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

**గాంధీనగర్ లో...**

గాంధీనగర్ లో స్వర్గీయ ఇంద్రారెడ్డి విగ్రహానికి కాంగ్రెస్ పార్టీ నాయకులు దుంబాల ఉమారెడ్డి, పచ్చ శ్రీనివాస్ ఆధ్వర్యంలో పూలమాలలు వేసి నివాలులర్పించారు. ఇంద్రారెడ్డి సేవలను గుర్తు చేసుకున్నారు.

# ఘనంగా శ్రీ దివ్య-శ్రీనివాస్‌ల రిసిప్షన్‌కు వేలాదిగా తరలివచ్చిన బంధువులు, స్నేహితులు

### గగన్ పహాడ్ సెలబ్రేషన్ కన్వెన్షన్‌లో రిసిప్షన్ వేడుక



శ్రీ దివ్య-శ్రీనివాస్ లను కలసి ఆశీర్వదిస్తున్న మదుముల సాయిలు, అతని మిత్రులు



సాయిలన్న తో స్నేహితులు

బుద్వేల్, ఏప్రిల్ 22(ప్రభాత ఉదయం): రంగారెడ్డి జిల్లా బాలాపూర్ మండల్ నాదర్ గుల్ గ్రామం సిద్ధార్థ నగర్ కాలనీకి చెందిన మాడుముల శివలింగం - మాడుముల మంజుల కుమార్తె శ్రీ దివ్య వివాహం రాజేంద్రనగర్ ఆదర్శ కాలనీ వాస్తవ్యులు ఆకుల జగదీష్ - సుజాతల కుమారుడు శ్రీనివాస్ తో ఈనెల 20న బాలాపూర్ కేఎల్ కన్వెన్షన్ లో అంగరంగ వైభవం గా జరిగింది.

**మంగళవారం గగన్ పహాడ్ సెలబ్రేషన్ కన్వెన్షన్ లో రిసిప్షన్ వేడుక**


శ్రీ దివ్య - శ్రీనివాస్ ల రిసెప్షన్ వేడుక మంగళవారం రాత్రి గగన్ పహాడ్ లోని సెలబ్రేషన్ కన్వెన్షన్ లో ఘనంగా నిర్వహించారు. రిసెప్షన్ వేడుకకు వేలాదిమంది బంధువులు, కుటుంబ సభ్యులు, స్నేహితులు హాజరైనారు. రిసెప్షన్ వేడుకలో శ్రీదివ్య పెద్దనాన్న ఎం సాయిలు తో పాటు వారి కుటుంబ సభ్యులు రాజేంద్రనగర్ నియోజకవర్గం చెందిన వివిధ పార్టీల నాయకులు వై శ్రీధర్ , దుంబాల ఉమారెడ్డి, దుంబాల ఝాన్సీ రెడ్డి, పడమటి శ్రీధర్ రెడ్డి, ఎం ప్రభాకర్ రెడ్డి, బండి నరోత్తం రెడ్డి, సాయిలన్న స్నేహితులు రెవరెండ్ కె సుందర్ పాల్, రెవరెండ్ సిహెచ్ సునీల్ సామ్యూల్ , రెవరెండ్ బట్టు శ్రీకాంత్, రెవరెండ్ పాల్ దేవరాజ్, ఆంధ్రజ్యోతి దినపత్రిక పాత్రికేయులు అప్పారెడ్డిగూడెం భీమయ్య, సంఘ నాయకులు దయానంద్, నర్సింగ్ రావు తదితరులు పాల్గొన్నారు.

# ఇంటర్ పరీక్ష ఫలితాలలో రాజేంద్రనగర్ ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థుల ప్రతిభ

బుద్వేల్, ఏప్రిల్ 22(ప్రభాత ఉదయం): ఇంటర్ ఫలితాలలో రాజేంద్రనగర్ జూనియర్ కళాశాల విద్యార్థులు ప్రతిభ కనబరిచారు. బండారి హన్సిక ఎంపీసీ సెకండియర్ 973 /1000 మార్కులు, బైపిసి సెకండియర్ ఫాతిమా అన్సారి 984 /1000 మార్కులు, సాయి సింధూరి 983/1000 మార్కులు అదేవిధంగా సీసీ ఫస్ట్ ఇయర్ నుండి బి పూజ 952 /1000 మార్కులు మరియు ఎంపీసీ ఫస్టియర్ నుండి బి మౌనిక 454 /470 మార్కులు జోయా హుసేని బైపిసి ఫస్టియర్ 430/440 మార్కులు సీఈసీ ఫస్టియర్ రవితేజ 382/500 మార్కులు సాధించారు. ప్రభుత్వ జూనియర్ కళాశాల రాజేంద్రనగర్ లో ఉత్తీర్ణత శాతం సెకండియర్ ఉత్తీర్ణత శాతం 45 శాతం. అదేవిధంగా ఫస్ట్ ఇయర్ లో 48 శాతంగా నమోదు అయిందని ప్రిన్సిపాల్ సుధారాణి తెలిపారు.



బండారి హన్సిక..



ఫాతిమా అన్సారీ..



రఘునాం సాయి సింధూరి

# భూ భారతి-భూ హక్కులకు కొత్త యుగం



### జిల్లా అదనపు కలెక్టర్ లక్ష్మీ నారాయణ

గద్వాల జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 22 (ప్రభాత ఉదయం) భూ సమస్యల పరిష్కారానికి భూభారతి చట్టాన్ని రైతులు పూర్తి స్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని జిల్లా అదనపు కలెక్టర్ లక్ష్మి నారాయణ అన్నారు.మంగళవారం మానవపాడు మండలంలోని కళ్యాణ మండపం లో ఏర్పాటు చేసిన భూ భారతి చట్టం-2025 పై అవగాహన సదస్సు కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ పాల్గొని, భూభారతి చట్టంపై, అందులోని అంశాలపై వివరిస్తూ రైతులకు అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ...భూమి మరియు రైతు మధ్య అనుబంధం అనివార్యమైనది,భూ భారతి చట్టం - 2025 ద్వారా రైతులకు తమ భూములపై పూర్తి హక్కులు,రక్షణ, సమర్థవంతమైన నిర్వహణకు అవసరమైన అన్ని సహాయాలు అందించడం లక్ష్యమని పేర్కొన్నారు. భూమిపై మన దేశంలో శతాబ్దాలుగా సాగిన భూ వ్యవస్థలో అనేక దశల మార్పులు చోటు చేసుకున్నాయని అన్నారు.రాజుల కాలం నుండి ఇప్పటి వరకు భూ సంస్కరణ చట్టాలు, భూమిపై హక్కులు, పరిపాలన విధానాలు గణనీయంగా మారాయని అన్నారు.గతంలో ధరణి వ్యవస్థలో సాంకేతిక సమస్యలు,పాత భూ రికార్డుల అప్డేట్ లోపాలు, రైతుల భూముల జాబితాలో తప్పుల వలన అనేక ఇబ్బందులు ఏర్పాడని అన్నారు.ధరణి స్థానంలో భూమి హక్కుల రికార్డులను మరింత సక్రమంగా, పారదర్శకంగా నిర్వహించేందుకు ప్రభుత్వం భూ భారతి చట్టాన్ని తీసుకువచ్చిందని అన్నారు.గతంలో ధరణి వ్యవస్థలో మన జిల్లా 7 స్థానంలో ఉండగా, ఇప్పుడు ఈ చట్టం అమలుతో మరిన్ని అప్లికేషన్లు త్వరగా పరిష్కరించబడతాయని, భూ సంబంధిత సమస్యలను మరింత సమర్థవంతంగా పరిష్కరించేందుకు వీలవుతుందని తెలిపారు.ఈ చట్టం ద్వారా భూ హక్కుల రికార్డులు పకడ్బందీగా నిర్వహించబడుతూ, ప్రజలకు తప్పుల సవరణకు కూడా స్పష్టమైన అవకాశం కల్పించబడుతోందని అన్నారు. ఇకపై రిజిస్ట్రేషన్,మ్యుటేషన్ చేపట్టేముందు భూముల సర్వే నిర్వహించి,సంబంధిత మ్యాప్‌ను సమర్పించాల్సి ఉంటుందని,ఈ చర్యల ద్వారా భూమి హద్దులపై పూర్తి స్పష్టత ఏర్పడి, భవిష్యత్తులో ఏలాంటి వివాదాలు తలెత్తకుండా ఉంటాయని తెలిపారు.పెండింగ్ సాదా బైనామా దరఖాస్తుల పరిష్కారానికి భూ భారతి చట్టం ద్వారా అవకాశం కల్పించబడిందని, వారసత్వ భూముల మ్యుటేషన్‌కు ముందు 30 రోజులలో విచారణ చేసి,కుటుంబ సభ్యుల అంగీకారంతోనే ప్రక్రియ పూర్తవుతుందని పేర్కొన్నారు.భూ హక్కులు సంక్రమించిన ప్రతీసారీ మ్యుటేషన్ చేసి రికార్డుల్లో నమోదు చేస్తారనికొత్త పాసుపుస్తకాల్లో సర్వే మ్యాప్ తప్పనిసరిగా ఉంటుందని అన్నారు.భూ సమస్యల పరిష్కారానికి 2 అంచెల అప్పీల్ వ్యవస్థను ఏర్పాటు చేస్తూ, ఎమ్మార్వో, ఆర్డీవో, కలెక్టర్ వద్ద అపీల్స్ చేయవచ్చని పేర్కొన్నారు.ప్రతి వ్యక్తికి ఆధార్ కార్డుల తరహాలో భూ ఆధార్ కార్డులు అందజేస్తామని అన్నారు. గ్రామ స్థాయిలో రెవెన్యూ సదస్సులు నిర్వహించి భూ సమస్యల పరిష్కారానికి అవకాశాలు కల్పిస్తామని అన్నారు.మే 1వ తేదీ నుంచి గ్రామ పాలన అధికారుల నియామకంతో భూ సమస్యలు సులభతరం అవుతాయని అన్నారు. భూభారతి అమలుతో భూ సంబంధిత సమస్యలు జిల్లా స్థాయిలోనే త్వరగా పరిష్కరించబడతాయని,రైతులు, పేదలు ఈ చట్టాన్ని సద్వినియోగం చేసుకొని తమ భూముల సంబంధిత సమస్యలను సమర్థవంతంగా పరిష్కరించుకోవాలని అన్నారు. అనంతరం పలువురి అనుమానాలు,సందేహాలు నివృత్తి చేశారు. ఈ కార్యక్రమంలో మానవపాడు తహసిల్దార్ జ్యోషి శ్రీనివాస్ శర్మ, మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ కుమార్, ఎంపీడీవో భాస్కర్, ఏవో సందీప్ కుమార్, రెవెన్యూ డీటీ ధరణిష, రైతులు,తదితరులు పాల్గొన్నారు.



డిజిపి కార్యాలయంలో ఎంపీ డీకే అరుణ

## కొండా ప్రశాంత్ రెడ్డి హత్యకు కుట్రపై సమగ్ర విచారణ జరిపించాలి: ఎంపీ డీకే అరుణ

హైదరాబాద్, ఏప్రిల్ 22 (ప్రభాత ఉదయం) దేవరకద్ర అసెంబ్లీ నియోజకవర్గం బిజెపి కంటెస్టెడ్ ఎమ్మెల్యే అభ్యర్థి కొండా ప్రశాంత్ రెడ్డి హత్యకు కుట్ర వ్యవహారంపై సమగ్ర విచారణ జరపాలని ఎంపీ డీకే అరుణ డిమాండ్ చేశారు. మంగళవారం హైదరాబాదులోని బిజెపి కార్యాలయంలో కొండ ప్రశాంత్ రెడ్డి హత్య కుట్ర పై విచారణ జరపాలని ఎంపీ డీకే అరుణ బిజెపి పార్లమెంట్ కన్వీనర్ పవన్ కుమార్ రెడ్డి, ప్రశాంత్ రెడ్డిలతో కలిసి డీజీపీకి ఫిర్యాదు చేశారు. గత కొన్ని రోజులుగా కొండా ప్రశాంత్ రెడ్డి హత్యకు కుట్రలు జరుగుతున్నాయని డీజీపీకి ఎంపీ డీకేరణ వివరించారు. రూ.2కోట్ల 50లక్షల సుపారీ ఇచ్చి హత్యకు కుట్ర చేసినట్లు అనుమానాలు ఉన్నాయన్నారు. దేవరకద్ర, మహబూబ్ నగర్ పరిసరాల్లో ప్రశాంత్ రెడ్డి మూమెంట్స్ పై కొన్ని రోజులుగా రెక్కి నిర్వహిస్తున్నట్లు అనుమానం ఉందన్నారు.బూత్ పూర్ పోలీస్ ల అదుపులో నలుగురు అనుమానితులు ఉన్నట్టు డీజీపీ దృష్టికి తీసుకెళ్లారు.ఎక్కడి నుంచి వచ్చారు,,? ఎవరు పంపారు..? ఈ కుట్ర వెనుక ఎవరి హస్తం ఉంది అనే పలు కొనసాగుతున్న కోణాల్లో దర్యాప్తు చేపట్టాలని ఎంపీడీకే అరుణ కోరారు. ఈ ఘటనపై పూర్తి స్థాయిలో వాస్తవాలు తెలిసేలా సమగ్ర విచారణ జరిపించాలన్నారు.



## బిఆర్ఎస్ పార్టీ రజతోత్సవాల సభకు ఉప్పెనలా తరలిరండి

### మాజీ జడ్పిటీసి పొగాకు విశ్వశ్వర్

కొత్తకోట, ఏప్రిల్ 22 (ప్రభాత ఉదయం) ఈనెల 21వ తేదీన వరంగల్లో జరగనున్న బిఆర్ఎస్ రజతోత్సవ బహిరంగ సభకు పార్టీ శ్రేణులు భారీ సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని కొత్తకోట మండల మాజీ జెడ్పిటిసి, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు పొగాకు విశ్వేశ్వర్ పిలుపునిచ్చారు. మంగళవారం కొత్తకోట మున్సిపాలిటీ కేంద్రంలోని వివిధ వార్డుల నుండి ఈనెల 27న వరంగల్లోని ఎల్కతుర్తిలో జరగనున్న పార్టీ రజతోత్సవ సభకు పార్టీ క్రీయాశీలక కార్యకర్తలు కొత్తకోట మాజీ మున్సిపల్ ఛైర్పర్సన్ పొగాకు సుఖేషిణి విశ్వశ్వర్ నివాసంలో మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి ఆదేశం మేరకు చలో వరంగల్ రజతోత్సవ సభ సన్నాహాక సమావేశం ఏర్పాటు చేసి దిశానిర్దేశం చేశారు.ఈనెల 27న ఉదయం 8గంటలకు విశ్వశ్వర్ పెట్రోల్ పంపు గ్రౌండ్ నుండి వాహనాలు బయలుదేరుతాయని..ప్రతి వార్డు నుండి ముఖ్యులు.. క్రీయాశీలక కార్యకర్తలు సమయపాలన పాటించి అక్కడి నుండి ఏర్పాటు చేసిన వాహనాల ద్వారా..భూత్పూర్ కు వెళ్లి మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి నాయకత్వంలో భారీ వాహనాల ర్యాలీతో బయలు దేరాలని కోరారు.ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్లు, మాజీ కో అప్షన్ సభ్యులు,సింగిల్ విండో డైరెక్టర్లు,మాజీ మార్కెట్ డైరెక్టర్లు,మాజీ వార్డు సభ్యులు, మాజీ కురుమూర్తి దేవస్థానం డైరెక్టర్లు,వివిధ వార్డుల క్రీయాశీలక కార్యకర్తలు,మైనార్టీ శ్రేణులు పాల్గొన్నారు

## అర్హులైన ప్రతి పేదవాడికి సంక్షేమ ఫలాలు

### మంత్రి జూపల్లి కృష్ణారావు



కార్యక్రమంలో మాట్లాడుతున్న మంత్రి జూపల్లి కృష్ణారావు

మహబూబ్ నగర్, ఏప్రిల్ 22(ప్రభాత ఉదయం) అర్హులైన ప్రతి పేదవాడికి ప్రభుత్వం సంక్షేమ ఫలాలను అందజేస్తుందని తెలంగాణ రాష్ట్ర ఎక్సైజ్, టూరిజం శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. మంగళవారం మహబూబ్ నగర్ జిల్లా కలెక్టరేట్ లో ఎక్సైజ్ అండ్ టూరిజం శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు , జిల్లా కలెక్టర్ అధ్యక్షతన మిషన్ భగీరథ, ఇందిరమ్మ ఇండ్లు, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, గృహ జ్యోతి, కొత్త రేషన్ కార్డులు, రాజీవ్ యువ వికాసం తదితర సంక్షేమ పథకాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాసరెడ్డి, దేవరకద్ర ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి లతో కలిసి ఆయన మాట్లాడుతూ... రాబోయే వేసవిని దృష్టిలో ఉంచుకొని నీటి కొరత లేకుండా ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండాలని అధికారులను ఆదేశించారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలలో కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేయాలని అధికారులను నాయకులను ఆదేశించారు.



## సుద్దాల అంగన్వాడిలో పోషణ పక్షోత్సవాలు

### చెన్నూర్ అంగన్వాడి సూపర్వైజర్ మాధవి
### సుద్దాల అంగన్వాడి టీచర్ ఆర్ రోజా

చెన్నూర్, ఏప్రిల్ 22. (ప్రభాత ఉదయం): చెన్నూరు మండలం లోని సుద్దాల గ్రామంలో అంగన్వాడి సెంటర్ లో సూపర్వైజర్ మాధవి ఆధ్వర్యంలో అంగన్వాడి టీచర్ ఆర్ రోజా పోషణ పక్షోత్సవాలు ఏర్పాటు చేశారు. ముఖ్య అతిథులుగా జెండర్ స్పెషలిస్ట్ విజయ, యోగ ట్రేనర్ మధుకర్, ఆశ వర్కర్స్ సునీత, స్వప్న, పాల్గొన్నారు. ఈ సందర్భంగా అంగన్వాడీ సూపర్వైజర్ మాధవి మాట్లాడుతూ.. వెయ్యి రోజుల ప్రాముఖ్యత, గర్భిణీలు, బాలింతలు, పిల్లలలో, కలిగే రక్తహీనత, పోషకాహారం గురించి వివరించారు. జెండర్ స్పెషలిస్ట్ విజయ మాట్లాడుతూ.. మహిళలకు సంబంధించిన చట్టాల గురించి, పోషక ఆహారం గురించి వివరించారు. యోగా ట్రైనర్ మధుకర్ ఆర్గానిక్ ఎరువులు వాడిన పంటలను పండించి, తినాలని, జంక్ ఫుడ్స్ కు దూరంగా ఉండాలని, తెలిపారు. యోగ చేయడం ద్వారా ఆరోగ్యంగా, దృఢంగా, ఉంటారని తెలియజేశారు. ఈ కార్యక్రమం అనంతరం అంగన్వాడి మేడం ఆరు రోజా, ఆధ్వర్యంలో గర్భిణీ మహిళలకు శ్రీమంతం చేశారు. ఈ కార్యక్రమంలో కిష్టంపేట సెక్టర్ అంగన్వాడి టీచర్స్, రోజా, మల్లీశ్వరి సుమలత, పద్మ, మరియు హెల్పర్స్ గర్భిణీలు, బాలింతలు, పిల్లలు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



## ఆరు నెలల వేతనాలు వెంటనే విడుదల చేయాలి

### సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు ఉప్పేరు నరసింహ

గద్వాల టౌన్, ఏప్రిల్22(ప్రభాత ఉదయం) ప్రభుత్వ పాఠశాలల్లో పనిచేస్తున్న పారిశుద్ధ కార్మికులకు పెండింగ్లో ఉన్న ఆరు నెలల వేతనాలు వెంటనే విడుదల చేయాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు ఉప్పేరు నరసింహ డిమాండ్ చేశారు. పారిశుధ్య కార్మికుల వేతనాలు విడుదల చేయాలని మంగళవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో అదనపు కలెక్టర్ లక్ష్మీనారాయణకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా ప్రభుత్వం పారిశుధ్య కార్మికులకు నియమించిందని అన్నారు. ఈ కార్మికులకు గత ఆరు నెలల నుండి వేతనాలు పెండింగ్ లో ఉన్నాయన్నారు. కార్మికులకు జిల్లాలో సుమారుగా ఒక కోటి 92 లక్షల 90 వేల రూపాయలు రావలసి ఉందన్నారు. ప్రభుత్వ పాఠశాలలు పనిచేస్తున్న సమయంలోనే అకౌంట్ నెంబర్లు సరిగా లేవని చెక్ బుక్కులు లేవని పేర్లు తప్పుగా పడ్డాయని వంటి అనేక రకాల కారణాలతో కార్మికుల వేతనాలు ఆలస్యంగా తీసుకున్నారని అన్నారు. ఈనెల 24 నుండి ప్రభుత్వం పాఠశాలలకు సెలవులు ప్రకటించిందని దీనివల్ల కార్మికులు వేతనాల కోసం మరిన్ని ఇబ్బందులు పడే అవకాశం ఉందన్నారు. విద్యార్థుల ఆరోగ్యాలను కాపాడుతున్న కార్మికులకు నెల నెల వేతనాలు చెల్లించకుండా నెలల తరబడి కార్మికుల వేతనాలు పెండింగ్ లో ఉంచడం సరైనది కాదన్నారు. అదేవిధంగా కార్మికులకు ఇచ్చే వేతనాలు మహిళా సంఘాల ద్వారా కాకుండా నేరుగా కార్మికుల ఖాతాలో జమ చేయకపోవడం వల్ల కార్మికులు సకాలంలో వేతనాలను తీసుకోలేకపోతున్నారని అన్నారు. పెండింగ్ లో ఉన్న ఆరు నెలల వేతనాలు విడుదల చేసి కార్మికుల ఖాతాలో నేరుగా వేతనాలు జమ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కార్మికులు రేణుక, సంతోషమ్మ, మల్లమ్మ, హనీఫా, మన్నెమ్మ, జయమ్మ, శాంతమ్మ, రాధ, హజురంభి, డివైఎఫ్ఐ, నాయకులు ఉప్పేర్ అంజి, తదితరులు పాల్గొన్నారు.




బిఆర్ఎస్ సభకు విరాళం అందజేస్తున్న దళిత బంద్ లబ్ధిదారుడు

## తెలంగాణ ఇంటిపార్టీ పండగకి దళితబంధు లబ్ధిదారుల విరాళం

మహబూబ్ నగర్ జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 22 ( ప్రభాత ఉదయం) బిఆర్ఎస్ పార్టీ రజతోత్సవ సభకు విశేషఆదరణ లభిస్తుందని దేవరకద్ర నియోజకవర్గం మాజీ శాసనసభ్యులు ఆల వెంకటేశ్వర్ రెడ్డి అన్నారు. మంగళవారం వరంగల్ సభ ఏర్పాట్లకు నియోజకవర్గానికి చెందిన దళిత బంధు లబ్ధిదారులు ఆర్థిక సహాయం అందజేశారు. మాజీ ఎమ్మెల్యే వెంకటేశ్వర్ రెడ్డి కు లబ్ధిదారుడు నగదును అందజేశారు. ఈ సందర్భంగా వెంకటేశ్వర రెడ్డి మాట్లాడుతూ... బి ఆర్ ఎస్ పార్టీకి అన్ని వర్గాల ప్రజలు అండగా నిలుస్తున్నారన్నారు. ఊరు వాడ ఏకమై గులాబీ పండగకు చలో వరంగల్ అంటున్నారన్నారు.పార్టీ పై మీ ప్రేమాభిమానాలకు దేవరకద్ర మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. ఈ నెల 27 న వరంగల్ లో జరిగే బిఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ రజతోత్సవ సభ సందర్భంగా దళితబంధు లబ్ధిదారులు బీఆర్ఎస్ పార్టీ కి 32500/- నగదును చిన్న చింతకుంట మండలం గూడూరు గ్రామంలో ఓ వివాహ కార్యక్రమంలో పాల్గొనడానికి వచ్చిన దేవరకద్ర మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి కి అందజేశారుఉమ్మడి చిన్నచింతకుంట మండలం గూడూరు గ్రామానికి చెందిన కురుమూర్తి 10000/- చిన్నచింతకుంట మండలం ఉంద్యాల గ్రామానికి చెందిన మహిపాల్ 10000/- కౌకుంట్ల మండలం దాసరిపల్లి గ్రామానికి చెందిన మహేందర్ 5000/- చిన్నచింతకుంట మండలం ఉంద్యాల గ్రామానికి చెందిన డిజె రాజు 5000/- చిన్నచింతకుంట మండలం లక్ష్మీదేవిపూర్ గ్రామానికి చెందిన రవి 2500/- అందజేశారు.పార్టీ కి విరాళం అందించిన దళితబంధు లబ్ధిదారులను శాలువతో సన్మంచి వారికి పార్టీ పై ఉన్న ప్రేమాభిమానాలకు దేవరకద్ర మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు.

## ఇంటర్ ఫలితాలలో మెరిసిన పేదోడి బిడ్డ

### రాష్ట్ర స్థాయిలో ఉత్తమ మార్కులు



గద్వాల జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 22 (ప్రభాత ఉదయం) తండ్రి కారు డ్రైవర్. తల్లి సాధారణ గృహిణి. పెరిగింది పక్కా పేదరికంలో, అయితే ప్రతిభ చాటుటకు ఇవేవీ అడ్డంకులు కావని నిరూపించింది ముస్కాన్ బేగం. గద్వాల పట్టణం రాఘవేంద్ర కాలనీకు చెందిన కారు డ్రైవర్ అచ్చుగట్ల దౌవలత్ కూతురైన ముస్కాన్ బేగం ఈ రోజు వెలువడిన ఇంటర్ ద్వితీయ సంవత్సరం ఫలితాల్లో 1000/994 (బైపిసి, ఇంగ్లీష్ మీడియం) మార్కులు సాధించి రాష్ట్రస్థాయి టాపర్లలో ఒకరిగా నిలిచారు.చిన్నప్పటి నుండే చదువుల్లో చురుకైన విద్యార్థి ఉన్న ముస్కాన్ 1 నుండి 10వ తరగతి వరకు స్థానిక ప్రభుత్వ ఉర్దూ మీడియం ఉన్నత పాఠశాలలో చదివి 9.2 గ్రేడ్ ను సాధించిది. ఇంటర్మీడియట్ గద్వాలలోని ప్రభుత్వ మైనార్టీ రెసిడెన్షియల్ జూనియర్ కళాశాల లో చదివి అద్భుత ఫలితాలతో తన కళాశాల, కుటుంబంలో ఆనందాన్ని నింపింది.

## భూభారతి చట్టం ప్రజలకు ఎంతో ప్రయోజనకరం

### కాంగ్రెస్ కిసాన్ సెల్ వనపర్తి జిల్లా అధ్యక్షులు వేముల శ్రీనివాస్ రెడ్డి
### భూభారతి చట్టం అవగాహనకు ఈనెల 24న రానున్న మంత్రి



కొత్తకోట, ఏప్రిల్ 22(ప్రభాత ఉదయం) రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన భూభారతి చట్టంపై ఈనెల 24వ తేదీన అవగాహన సదస్సు జరుగుతుందని కాంగ్రెస్ కిసాన్ సెల్ వనపర్తి జిల్లా అధ్యక్షులు వేముల శ్రీనివాసరెడ్డి అన్నారు. మంగళవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. కొత్తకోట మండల కనిమెట్ట గ్రామ రైతువేదిక దగ్గర జరిగే అవగాహన సదస్సుకు ముఖ్య అతిథులుగా రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, దేవరకద్ర ఎమ్మెల్యే జి మధుసూదన్ రెడ్డి,వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి పాల్గొననున్నారని ఆయన తెలిపారు. భూ సంబంధిత సమస్యలు సత్వర పరిష్కారం కోసం రైతుల సౌలభ్యం కోసం రాష్ట్ర ప్రభుత్వం తీసుకువచ్చిన భూభారతి చట్టంపై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని ఈ అవగాహన సదస్సును మండల రైతులు ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరుతున్నాను. 24వ తేదీ గురువారం రోజు ఉదయం 9 గంటలకు కనిమెట్ల రైతు వేదిక దగ్గర భూభారతి అవగాహన సదస్సు ,12 గంటలకు మదనాపురంలోని రైతు వేదిక దగ్గర భూభారతి అవగాహన సదస్సు నిర్వహిస్తున్నట్లు తెలియజేస్తున్నాను. రైతుల సౌలభ్యం కోసం రాష్ట్ర ప్రభుత్వం తీసుకువచ్చిన భూభారతి చట్టంపై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని ఈ అవగాహన సదస్సును మండల రైతులు ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు.

Printed and Published **MEKALA DAMODAR REDDY** on behalf of DBC Publications, and Printed at Vanitha Graphics, H.No. 3-3-76/123/21, Maruthi Enclave, Attapur, Rajendra Nagar, Ranga Reddy, Telangana-500048. and Published at: H.No. 6-2-4/2, 1st Floor, Shivarampally , NPA, Rajendra Nagar, Ranga Reddy Telangana-500052. **Editor: MEKALA DAMODAR REDDY. "RNI. Title- Code: TELTEL12231**. Cell:9391089608